# బీఆర్ఎస్‌తోనే మహిళలకు భద్రత

- ప్రచారంలో గువ్వల అమలకు బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న మహిళలు
- భారీ మెజార్టీతో గువ్వలను గెలిపించాలని కోరిన అమల



అచ్చంపేటలో మ్యానిఫెస్టోను ఓటరుకు చూపిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

అచ్చంపేట టౌన్, నవంబర్ 2: అచ్చంపేట పట్టణంలోని 14వ వార్డులో ఇంటింటి ప్రచారంలో కాలనీవాసులు గువ్వల అమలకు బొట్టు పెట్టి మహిళలు ఆహ్వానించారు. బుధవారం రాత్రి ప్రతి ఇంటికి గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సతీమణి, జీబీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల వివరించారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వంలో మహిళల పట్ల చూపిస్తున్న ఆదరణ, మహిళలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు వారి జీవనశైలిని మార్చేసిందని అన్నారు. పుట్టిన ప్రతి బిడ్డ నుంచి మొదలుకొని కేసీఆర్ కిట్ బిడ్డ చదువుతో పాటు వారి పెళ్లి బాధ్యత కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో తన ఇంటి ఆడపడచులా చూసుకున్నాడని అన్నారు. మహిళపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా షీటీంల ద్వారా భద్రతను కట్టుదిట్టం చేశారన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకంతో మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహిళలపై ఉన్న ఆప్యాయతలను చాటుకున్నాడని అన్నారు. గత పదేండ్లలో అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. బిఆర్ఎస్ పార్టీకి అమూల్యమైన ఓటువేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ శైలజా రెడ్డి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ బలుస అరుణ, లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు అమీనోద్దీన్, భగవంత్ గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్రాబాద్: దోమలపెంటలో ప్రచారం చేస్తున్న గువ్వల అమల

## మూడోసారి గెలిపిద్దాం..

అమ్రాబాద్, నవంబర్ 1: మండలంలోని దోమలపెంట గ్రామంలో గడపగడపకూ జీబీఆర్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీబీఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. దోమలపెంట శివాలయం నుంచి బస్టాండ్ వరకు అదేవిధంగా పాతాళగంగ వద్ద ప్రచారం చేశారు. కార్తు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే తాగు, సాగునీరు పుష్కలంగా అందుతుందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. అనంతరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారద, ఉపసర్పంచ్ మహేశ్, మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్, ఆంజనేయులు, గురువయ్య, రామకృష్ణ, విజయలక్ష్మి, గోవిందమ్మ, పార్వతి తదితరులు ఉన్నారు.

## వినూత్న రీతిలో ఇంటింటి ప్రచారం



నమూనా సిలిండర్‌తో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అచ్చంపేట టౌన్, నవంబర్ 2: అచ్చంపేట పట్టణంలోని 14వ వార్డులో వినూత్న రీతిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించిన మ్యానిఫెస్టో ఆధారంగా ఇచ్చిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించేందుకు నమూనా సిలిండర్‌ను పెద్దగా తయారు చేసి, దానిని చూపుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3 వేలు అందిస్తామని, అర్హులైన కుటుంబాలకు రూ.400లకే సబ్సిడీపై సిలిండర్ అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలను రూ.15 లక్షలకు పెంచుతామని, ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి ఒక్క ఓటరుతో మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుతుబుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

## సెంటిమెంట్ ఫాలో అవుతున్న విప్ గువ్వల

అచ్చంపేట టౌన్, నవంబర్ 2: గత ఎన్నికల్లో మాదిరిగానే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు నామినేషన్ వేసేముందు సెంటిమెంట్‌ను ఫాలో అవుతారు. తల్లిదండ్రుల ఆశీర్వాదం అనంతరం జినుకుంట దగ్గర ఉన్న కనకాల మైసమ్మ అమ్మవారి ఆశీర్వాదం తీసుకుంటారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇన్సూరెన్స్ అమలు

అమ్రాబాద్, నవంబర్ 2: అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో పనిచేస్తున్న అటవీశాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రమాద, ఆరోగ్యబీమా అమలు చేసినట్లు అటవీశాఖ పీసీసీఎఫ్ రాకేశ్‌మోహన్ దొబ్రియాల్ అన్నారు. గురువారం ఏటీఆర్‌లోని దోమలపెంట రేంజ్ ఏరియాలో అక్కమహాదేవి, రివర్ బోట్ పెట్రోలింగ్, ఆక్టోపస్ వ్యూ పాయింట్, వాగ్రాల మడుగు వాచ్ టవర్‌లను అటవీశాఖ జిల్లా అధికారి రోహిత్ గోపిడితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటీఆర్ పరిధిలో పనిజేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 240 మందికి ఇన్సూరెన్స్ అమలుచేపినట్లు తెలిపారు. అటవి సిబ్బంది మరియు మేస్ క్యాంపు సిబ్బంది పనితీరును ఆయన ప్రశంసించారు. అదేవిధంగా సిబ్బందికి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పది లక్షల జీవిత బీమా పాలసీలను చేశామన్నారు. బేస్ క్యాంప్ వాచర్లతో ముచ్చటిస్తూ నల్లమలలో అటవీ అందాలను, వన్యప్రాణుల సంరక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీపీటీ సీసీఎఫ్ క్షితిజ, ఎఫ్‌డీవో విశాల్‌బత్తుల, ఎఫ్‌డీవో ఫ్లయింగ్ స్క్వాడ్ శ్రీనివాస్, అచ్చంపేట ఎఫ్‌డీవో తిరుమలరావు రేంజ్ అధికారులు చంద్రకాంత్‌రెడ్డి, ఆదిత్య, గురుప్రసాద్, రాజేందర్, రవికుమార్ సెక్షన్ అధికారులు శివకుమార్, మంజుల అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్ లక్ష్మికి డాక్టరేట్



పట్టా అందుకుంటున్న లెక్చరర్ తిప్పర్తి లక్ష్మి

నాగర్‌కర్నూల్, నవంబర్ 2 : జిల్లా కేంద్రప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాల హిస్టరీ లెక్చరర్ తిప్పర్తి లక్ష్మి డాక్టరేట్ పట్టా సాధించారు. ఓయూ 83వ స్నాతకోత్సవంలో భాగంగా ఠాగూర్ ఆడిటోరియంలో గవర్నర్ తమిళిసై, ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ రవీందర్ చేతుల మీదుగా ఈ పట్టాను అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాల యంలో జోగినీ వ్యవస్థపై ప్రొఫెసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. నిజామాబాద్ జిల్లా రాయకూర్ గ్రామానికి చెందిన నిరుపేద అబ్బయ్య, గంగవ్వ కూతురైన లక్ష్మి కష్టాలను దాటి కుగ్రామం నుంచి ఓయూలో పీజీ, పీహెచ్‌డీ అభ్యసించారు. తాను చిన్నప్పుడు చూసిన జోగినీల దుస్థితిని సమాజానికి తెలియజేసేందుకు పరిశోధించారు.

## అభివృద్ధి చేసిన వారికే ఓటేయండి



మహదేవపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

బల్మూరు, నవంబర్ 2: అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని రామాజీపల్లి, మహదేవపూర్, బాణాల, గోదల్, బల్మూరు తదితర గ్రామల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచులు శివశంకర్, పద్మ, కృష్ణయ్య, ఉపసర్పంచులు తిరుపతయ్య, రాజు, నాయకులు తిరుపతయ్య, రాములు, రమేశ్‌నాయక్, ధారసింగ్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమోహన్, బాలస్వామి, గోవర్ధన్, చంద్రయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

## దోమల నివారణకు చర్యలు

లింగాల, నవంబర్ 2: దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు డివిజన్ కమ్యూనిటీ ఆరోగ్య అధికారి అశోక్ ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని ఎర్రపెంటలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు దోమల నివారణకు ఇంటింటికి తిరిగి మందు పిచికారీ చేసిన అనంతరం వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ లింగమ్మ,శ్రీరాములు,రాకేష్,శివ,యుగెందర్ పాల్గొన్నారు.

## పత్తికోత సంచుల అవగాహన

బిజినపల్లి, నవంబర్ 2 : మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ మహిళలకు గురువారం పత్తి కోత సంచుల వాడకంపై శాస్త్రవేత్త జ్యోత్స్న అవగాహన కల్పించారు. పత్తిని సంచుల్లో వేసుకొని స్కూలు బ్యాగును తగిలించుకున్న విధానంలో తగిలించుకొని, పత్తి వేరడం వలన బరువును భుజాలు, వెనుక భాగంలో సమానంగా పంపిణీ చేసి వ్యవసాయం చేసే మహిళల శ్రమను తగ్గించడానికి ఉపయోగపడతాయన్నారు.

# గువ్వల గెలుపుతోనే మరింత అభివృద్ధి



ఉప్పునుంతలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పునుంతల/లింగాల, నవంబర్ 2: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,ముచ్చటగా మూడోసారి అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును అఖండ మేజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల,మర్రిపల్లి, తాడూర్, పెనిమిళ్ల, కంసానిపల్లి తదితర గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. అదే విధంగా 9 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు రాదని,సంక్షేమ ఫలాలు అందవని వివరించారు.అభివృద్ధికోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని,నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న ప్రభుత్వవిప్ గువ్వల బాలరాజును ముచ్చటగా మూడోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, సంబు భాస్కర్, వెంకటయ్య, కొట్టే శ్రీను, బయ్య శ్రీను, తిర్పతయ్య, మురళి, ఎల్లయ్యయాదవ్, శ్రీను, గణేశ్,రాజు,చిన్నజంగయ్య,గోపాల్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం నిర్వహించిన ప్రచారంలో మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్‌విండో డైరెక్టర్లు శ్రీనివాసులు, శంకర్‌నాయక్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రానోజీ, నాయకులు మల్లేశ్, ఎల్లేశ్, వీరస్వామి, మహిళా నాయకురాలు మంగమ్మ, అలువేల పాల్గొన్నారు.



లింగాలలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు